## ఇండియా కూటమిదే అధికారం..

- తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి రఘురాం రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుస్తున్నారు
- తెలంగాణలో లోక్ సభ స్థానాలు 12 గెలవబోతున్నారు
- వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్



వివరాలు 2లో

సుఫల
www.aksharamtelugudaily.com
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
బుధవారం, 15 మే 2024 పేజీలు : 4

# సమయానికి తెరుచుకోని చౌక దుకాణం



2లో..

- బియ్యం కోసం లబ్ధిదారుల పడిగాపులు
- డీలర్ కోసం ఎదురుచూపులు
- కొరవడుతున్న అధికారుల పర్యవేక్షణ
- సమయపాలన పాటించాలని కోరుతున్న ప్రజలు

ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యానికి ప్రజలు పడిగాపులు కాయవలసి వస్తుంది. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటలకు తెరవ వలసిన ప్రభుత్వ చౌక దుకాణం పద`కొండు గంటల సమయం అయినప్పటికీ తెరుచు కోవడం లేదు.మండువేసవిలో ఉదయమే కూలి పనులు ముగిం చుకొని బియ్యం కోసం చౌక దుకాణానికి చేరుకున్న లబ్ధిదా రులకు చుక్కెదు రౌతుంది.రేషన్ షాప్ డీలర్ సమయ పాలన పాటించకుండా వ్యవహరిస్తుండడంతో బియ్యం కోసం లబ్ధిదారులు గంటల తరబడి ఎదురు చూస్తున్న పరిస్థితి కనిపిస్తుంది.ఏదో ఒక రోజు ఇలా జరుగుతుంది అనుకుంటే పొరపాటే.ప్రతి నెల ఇదే రివాజుగా మారిందని సమయపాలన పాటించకుండా రేషన్ షాప్ డీలర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని లబ్ధిదారులు వాపోతు న్నారు.చౌక దుకాణం తెరవడంలో సమయ పాలన పాటించ నప్పటికీ మూసివేయడంలో డీలర్ సమయపాలన పాటించడం విశేషం. రెక్కాడితే-డొక్కాడని నిరుపేదలు చౌక దుకా ణానికి పదే పదే తిరగలేక ఉచిత బియ్యాన్ని కోల్పోతున్నామని లబ్ధిదారులు ఆవేదన చెందు తున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధి కారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వస్తు న్నాయి. ప్రతినెల మొదటి తేదీన నుండి 20వ తేదీ వరకు ప్రభుత్వ చౌక దుకాణాల్లో విధిగా ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు కార్డు లబ్ధిదా రులకు బియ్యం అందించాలి. ములుగు/నూగురు వెంకటాపురం/అక్షరం న్యూస్

# స్ట్రాంగ్‌రూమ్‌లకు ఇవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియ పూర్తి

**ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**



**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్ ):** ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లకు ఇవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియ పూర్తయిందని ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో ఇవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియను ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన ఇవిఎం యంత్రాలను స్ట్రాంగ్ రూములకు తరలించి భద్రపరిచామని తెలిపారు. ఇవిఎం యంత్రాలు స్ట్రాంగ్ రూంకు తరలింపు ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరిగిందని, ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పారదర్శకంగా యంత్రాలను తరలించామని కలెక్టర్ తెలిపారు. ఇవిఎం లకు మూడంచెల పటిష్ట భద్రత కల్పించినట్లు ఆయన అన్నారు. సీఆర్పీఎఫ్, ఆర్మ్డ్, స్థానిక పోలీసులు భద్రతగా నిరంతరం 24%ఇ%7 కాపలా కాస్తారన్నారు. స్ట్రాంగ్ రూం కు అన్ని వైపులా సిసికెమెరాలు, టెర్రస్ పై నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటుచేశామన్నారు. సిసి కెమెరాల ఫుటేజ్ లు చూడడానికి టెలివిజన్ లు ఏర్పాటుచేశామన్నారు.

2లో..

# డెంగ్యూ నివారణ చర్యలు చేపట్టాలి

- ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలి
- గ్రామాల్లోని పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి
- నీటిని నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించిన డాక్టర్ బి. కళావతిబాయి

2లో



మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్: మహబూబాబాద్ జిల్లా, డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చాంప్ల తండా గ్రామ పంచాయతీ పరిధి లోని ధరావత్ తండాను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. కళావతి బాయి సందర్శించారు.

# స్ట్రాంగ్ రూమ్స్ వద్ద అప్రమత్తంగా ఉండాలి



2లో..

- స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ
- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్

# స్ట్రాంగ్ రూమ్స్ వద్ద అప్రమత్తంగా ఉండాలి

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 14 అక్షరం న్యూస్ :** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రతి పోలింగ్ బూత్ దగ్గర పోలీసు శాఖ తరుపున కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి చేయడం జరిగింది. ఇక ఓట్ల లెక్కింపు మాత్రమే మిగిలి ఉంది అని, ఈవిఎం ల భద్రత కోసం స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడు అంచెల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ పరిధి పెద్దపల్లి జిల్లా మంథని, రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గల ఈవిఎం ల భద్రత కోసం జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాల, పన్నూర్, రామగిరి మండలం లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ మరియు మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గంల ఈవిఎం ల భద్రత కోసం ముల్కల ఐజా ఇంజనీరింగ్ కళాశాల, మంచిర్యాల స్ట్రాంగ్ రూమ్స్ ను సందర్శించి భద్రత ఏర్పాట్లు లను పోలీస్ అధికారులతో కలిసి సీపీ పరిశీలించి అధికారులకు సూచనలు పలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ... ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్స్ దగ్గర పోలీసులు పటిష్ట బందోబస్తుతో భద్రపరిచామని తెలిపారు. ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర 144 సెక్షన్‌తో పాటు మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తున్నాం అని స్థానిక పోలీసులు, ఆర్మ్ డ్ రిజర్వ్, కేంద్ర బలగాలు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పహారా కాస్తున్నారు. ఎలాంటి ప్రమాదానికి, అగ్నిప్రమాదానికి అవకాశం లేకుండా అగ్నిమాపక పరికరాలను సైతం అధికారులు అందుబాటులో ఉంచాం. స్ట్రాంగ్ రూం ల వద్ద 24 గంటలూ సాయుధ రక్షణలో ఉంటుంది, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించబడుతుంది అన్నారు., ఈ స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర ఒక ఏసీపీ పర్యవేక్షణ లో ఒక సీఐలు, ఇద్దరు ఎస్ఐలతో పాటు ఇతర సిబ్బందితో 24ƀ7 విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ రమేష్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, టాస్క్ ఫోర్స్ మల్లారెడ్డి, రామగుండం సీఐ అజయ్ బాబు, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్, మంచిర్యాల మహిళ పిఎస్ ఇన్స్పెక్టర్ వెంకట నర్సయ్య, ఎస్ఐ లు ఉన్నారు.

# స్ట్రాంగ్‌రూమ్‌లకు ఇవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియ పూర్తి










(మొదటి పేజీ తరువాయి)

సిసి కెమెరాలు అంతరాయం లేకుండా పనిచేయుటకు చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. అభ్యర్థులు, అభ్యర్థుల ఏజెంట్లు వచ్చి టెలివిజన్ లో సిసికెమెరాల పరిశీలించవచ్చని, పాసులు ఉన్నవారు స్ట్రాంగ్ రూం ల వద్దకు వెళ్లి పర్యవేక్షణ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సహాయ ఎన్నికల అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, వేణుగోపాల్, ఎం. రాజేశ్వరి, గణేష్, రాజేందర్, మధు తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలి





(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ఇటీవల కాలంలో ధరావత్ తండాలో ఐదు డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదు అవడం జరిగిందని దీని కొరకు పాజిటివ్ లు వచ్చిన ఇళ్లను మరియు పరిసరాల్లోని 62 గృహములకు పైరిత్రం స్ప్రే చేయించారు. తండాలోని ప్రతి గృహమును సందర్శించి తండా వాసులకు డెంగ్యూ వ్యాధి నివారణ చర్యలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. దోమలు మధ్యాహ్నం పూట కుట్టడం ద్వారా డెంగ్యూ వస్తుందని, పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి వారం నకు రెండు సార్లు మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.నీటిని నిల్వ ఉండకుండా జాగ్రత్తలు చూసుకోవాలని అన్నారు.స్థానిక గ్రామ పంచాయతీ సిబ్బందికి కూడా పరిసరాల పరిశుభ్రత పైన సలహాలు,సూచనలు ఇచ్చారు.గ్రామాల్లో డెంగ్యూ నివారణ చర్యలు చేపట్టాలని, ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమం లో ప్రోగ్రాం అధికారులు డాక్టరు నాగేశ్వర్ రావు, డాక్టర్ శ్రవణ్, డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి, ఇన్చార్జి డి పి హెచ్ ఎన్ వో మంగమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమయానికి తెరుచుకోని చౌక దుకాణం

(మొదటి పేజీ తరువాయి)

మండల కేంద్రంలోని గిరిజన సహకార సంస్థ (జిసిసి) ఆధీనంలో సంస్థ ప్రక్కనే గల చౌక దుకాణం సమయానికి తెరుచుకోవడం లేదు. గిరిజన సహకార సంస్థ,పౌరసరఫరాల అధికారులు పట్టించుకోవడం లేదు. సంస్థ ఆవరణలో గల చెట్ల క్రింద,చౌక దుకాణం వద్ద డీలర్ రాక కోసం ఎదురుచూస్తూ లబ్ధిదారులు ఇబ్బందులు పడు తున్నారు. పెద్ద వయసు కలిగిన వారు,ఆరోగ్య పరమైన ఇబ్బందులు కలిగిన వారు,చౌక దుకాణ బియ్యం మీదే ఆధారపడి జీవిస్తున్న లబ్ధి దారులు గంటల తరబడి వేచి ఉండలేక బియ్యాన్ని కోల్పోతున్నారు. డీలర్ సమయం పాటించడం లేదని గతంలో మేనేజర్ కి కొందరు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోక పోవడం గమనార్హం. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డీలర్ పై శాఖా పరమైన చర్యలు తీసుకోవడంలో అధి కారులు వ్యవహరిస్తున్న తీరు ప్రజల్లో అనుమా నాలను కలుగజేస్తోంది. సంస్థ ప్రక్కనే గల చౌక దుకాణం నిర్వహణ తీరు ఇంత అధ్వానంగా ఉంటే.. మండల వ్యాప్తంగా గల చౌక దుకాణాల నిర్వహణ తీరు ఏ విధంగా ఉంటుందోనని... సంబంధిత అధికారుల పనితీరును ప్రజలు తప్పుపడుతున్నారు. చౌక దుకాణాల నిర్వహణ తీరుపై అధికారులు పర్యవేక్షణ జరపాలి. సమయ పాలన పాటించి క్రమం తప్పకుండా నిర్దిష్ట సమయానికే లబ్ధి దారులకు బియ్యాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇండియా కూటమిదే అధికారం...

(మొదటి పేజీ తరువాయి)

వైరా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ... ఇండియా కూటమి బలపరిచిన ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి కి ఓటు వేసి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకున్నారు. దేశంలో నాలుగు దఫాలుగా ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికలు చూస్తుంటే విశ్లేషకులు సర్వేలన్నీ ఇండియా కూటమిదే అధికారమని చెప్తున్నాయి . వివిధ పార్టీ వర్గాలు ప్రొఫెసర్స్ నాయకులు రాహుల్ గాంధీ గారు చేపట్టిన కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర, మరియు భారత్ జోడో న్యాయ యాత్ర లాంటివి దేశం మొత్తం తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజలను చైతన్యం చెయ్యడంలో విజయం సాధించారు పాదయాత్ర యెక్క ఫలితం వచ్చే నెల 4 వ తారీఖున తెలుస్తుంది దేశ సంపదను ప్రజలకు ఎలా పంచలో కాంగ్రెస్ పార్టీ కి రాహుల్ గాంధీ కి తెలుసు అన్నారు. ఈరోజు ఇండియా కూటమిని అధికారంలోకి తేవడం కోసం కష్టపడిన నాయకుడు రాహుల్ గాంధీ రేపు ప్రధానమంత్రి కాబోతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, నాయకులు వైరా సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా నియోజకవర్గంలో ఉన్న మండల అధ్యక్షులు ఏన్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేంద్ర, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మలోత్ మంగిలాల్ నాయక్, రాంపూడి రోశయ్య, మట్టూరి వెంకటేశ్వరరావు, మట్టూరి కృష్ణారావు, పొదిల హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, గొల్లపూడి కృష్ణారావు, పాలేటి నరసింహారావు, మోరంపూడి బాబు, బిడికె వెంకటరత్నం, యూత్ కాంగ్రెస్ నాయకులు కొప్పురావురి శబరినాథ్, గుడిపూడి సురేష్, షేక్ జానీ, చప్పిడి వెంకటేశ్వర్లు, షేక్ అఫ్జల్, షేక్ అన్వర్, పమ్మి వెంకయ్య, దురిశెట్టి నరసింహారావు, షేక్ ఖమ్మం వీరా, రాచర్ల శీను, బండారు నాగరాజు, సత్తెనపల్లి నరసింహరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎవరూ ఊహించని మెజారిటీతో ఆర్‌ఆర్‌ఆర్ గెలువబోతున్నారు..

**- కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతిఒక్కరికీ రుణపడి ఉంటాం**

**- జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి**

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ /మే 14/అక్షరం న్యూస్ :** భారతదేశ దశదిశను మార్చేం దుకు ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకున్న ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు. ధన్యవాదాలు తెలుపుకుం టున్నానని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన రామసహాయం రఘురాం రెడ్డిని గెలిపించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఏడు నియోజకవర్గాల్లో



ఓటు వేసిన ప్రజానీకానికి రుణపడి ఉంటామన్నారు. ఇందుకోసం రాత్రిం బవళ్లు నిద్రహారాలు మాని కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల,అభిమానుల కార్యకర్తల సేవలు మరువలేనివన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిం చేందుకు మండుటెండను సైతం లెక్కచేయకుండా పోలింగ్ లో పాల్గొ న్నారంటే బీఆర్ఎస్ బీజేపీ పార్టీలపై ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. గెలుపు కళ్లముందే కనబడుతుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా చరిత్రలోనే ఎవరూ ఊహించనంత మెజారిటీతో ఆర్ఆర్ఆర్ గెలువ బోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. అలాగే పాలేరు నియోజకవర్గ బాధ్యుడిగా వ్యవహరించిన తనకు పాలేరులో పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు ఆదరించిన తీరు ఎప్పటికీ గుర్తుండిపోతుందని తెలిపారు. నియోజకవర్గం లోని ప్రతిఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయడం జరిగిం దన్నారు. వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు.



# అయిజ మండల టాపర్‌కు సన్మానం

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మే14/అక్షరం న్యూస్:**

మండల పరిధిలోగద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో లయోలా హై స్కూల్ విద్యార్థిని పర్ధిపురం గ్రామానికి చెందిన గట్కా రాములు శారద గార్ల కూతురు తేజస్విని 2023–24 సంబంధించిన పదవతరగతిలో 10/10 గ్రేడ్ సాధించిన విద్యార్థిని అయిజ మండల దళిత సంఘాల నాయకులు, వివిధ రాజకీయ నాయకులు శాలువా కప్పి అంబేద్కర్ గారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా బేడ బుడగ జంగం జిల్లా అధ్యక్షులు అశ్వ మారెప్ప మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పలాలు అన్ని వర్గాల వారు సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు. ఈమెకు గురుకుల సిఓఈ సీటు రావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. టిఆర్ఎస్ నాయకులు స్వీట్ రాందాస్ అంబేద్కర్ అంతటి గొప్ప చదువులు చదివి గ్రామంలో మండలంలో తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఆంజనేయులు,టిఆర్ఎస్ నాయకులు అంజి బాబు పర్ధిపురం గ్రామంలోని ప్రముఖులు పాల్గొన్నారు.

# సిపెట్ శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవం






**జ్యోతి నగర్ మే 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఆరు నెలల సిపెట శిక్షణ కార్యక్రమాన్ని ఎన్టీపీసీ రామగుండంలో మంగళవారం కేదార్ రంజన్ పాండు ప్రారంభించారు. ఇది మెషిన్ ఆపరేటర్ - ప్లాస్టిక్ ప్రాసెసింగ్, తెలంగాణ ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాలలోని నిరుపేద యువతకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం. ఇది ఆరు నెలల శిక్షణా కార్యక్రమం, ఇది ఈ 40 మంది విద్యార్థులను వారి భవిష్యత్తు కోసం సిద్ధం చేస్తుంది. శిక్షణ అనంతరం వాటిని ప్లాస్టిక్, పాలిమర్ పరిశ్రమల్లో ఉంచుతారు. కేదార్ రంజన్ పాండు ఈ శిక్షణా కార్యక్రమంలో తమ అత్యుత్తమ సేవలను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని వారిని ప్రోత్సహించారు. సిప్ఇటి–హైదరాబాద్ నిర్వహణకు నిరంతర సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సీతా రంజన్ పండు విద్యార్థులకు కిట్‌ను అందజేశారు. ఏజీఎం హెచ్ఆర్ బిజోయ్ కుమార్ సిక్దర్, అధికారి, సిపెట్ అధికారులు మరియు విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత..

**ములుగు/నూగురు వెంకటాపురం/మే 14/అక్షరం న్యూస్:-**

గ్రామ శివారులోని గోదావరి నది పాయ నుండి మంగ ళవారం సాయంత్రం అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకు న్నట్లు తహశీల్దార్ ప్రసాద్ తెలిపారు.ఇసుక లోడు చేసుకుని వెళుతుండగా గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు ఇసుక ట్రాక్టర్లను అదుపులోనికి తీసుకొని కార్యాలయానికి తరలించామని అన్నారు.ప్రభుత్వ నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసు కుంటామని అక్రమార్కులను హెచ్చరించారు.



# ఘనంగా సంజీవన్న జన్మదిన వేడుకలు..

**- వందలాదిగా తరలి వచ్చిన అభిమానులు**

**మెదక్ బ్యూరో, నారాయణఖేడ్, బోరంచ,మే14 (అక్షరం న్యూస్):** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి 61వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం బోరంచ దేవాలయం వద్ద కార్యకర్తలు, నాయకులు, అభిమానుల మధ్య బర్తడే కేక్ కట్ చేసి కేరింతలు, హర్షధ్వనాలలో ఆలయ ప్రాంగానం మారుమ్మోగింది. ఎమ్మెల్యే సంజీవ రెడ్డిని శాలువాలు కప్పి పూలమాలతో సత్కరించారు. అందరివాడు సంజీవన్న అంటూ అభిమానులు చెప్పట్లతో హ్యాపీ బర్త్ డే టూ యూ అని అభినందనలు తెలిపారు. అలాయ్ బాలయ్ తీసుకొని ఆయనకు ఉత్సాహకల్గించారు. ఈ కార్యక్రమంలో పెద్దశంకరంపేట, రేగోడ్, మిరుదొడ్డి, నిజామ్ పేట, రాయికోడ్, జరాసంఘం, మెదక్, సంగారెడ్డి, జోంగిపేట, తదితర ప్రాంతాల నుండి సీనియర్ లీడర్లు, కార్యకర్తలు, తరలి వచ్చారు.









# ఎన్నికల పోలింగ్ పత్రాల పరిశీలన





**- ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

**ఖమ్మం/ తల్లాడ మే 14 (అక్షరంన్యూస్):** లోకసభ సాధారణ ఎన్నికల పోలింగ్ సంబంధించిన పత్రాలను పక్కాగా పరిశీలించామని ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్
లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో యంత్రాల తరలింపు ప్రక్రియ అనంతరం ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టేతో కలిసి పోటీలో ఉన్న అభ్యర్థులు/ ఎన్నికల ఏజెంట్లతో పోలింగ్ సంబంధించిన పత్రాలను పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ముగిసిన అనంతరం పటిష్ట బందోబస్తు నడుమ ఇవిఎం యంత్రాలను రిసెప్షన్ సెంటర్ కు, అక్కడి నుండి స్ట్రాంగ్ రూములకు తరలించామని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గతం కంటే
అధిక పోలింగ్ జరిగిన పోలింగ్ కేంద్రాల పత్రాలను పరిశీలించారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో జరిగిన పోలింగ్ సరళి వివరాలను రిటర్నింగ్ అధికారి వివరించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్
డి. మధుసూదన్ నాయక్, సహాయ ఎన్నికల అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, వేణుగోపాల్, రాజేశ్వరి, గణేష్, రాజేందర్, మధు, అధికారులు, అభ్యర్థులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక మెజార్టీతో ఆర్ఆర్ఆర్ గెలువబోతున్నారు..

**- కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతిఒక్కరికీ రుణపడిఉంటాం.**
**- కామంచికల్ మాజీ సర్పంచ్ పొంగులేటి వీరాభిమాని యాదాల లింగయ్య హైమావతి.**



**ఖమ్మం జిల్లా/ఖమ్మం రూరల్ /మే 14/అక్షరం న్యూస్ :** భారతదేశ దశదిశను మార్చేందుకు ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకున్న ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని కామంచికల్ మాజీ సర్పంచ్ పొంగులేటి వీరాభిమాని యాదాలు లింగయ్య హైమావతి పేర్కొన్నారు. ముఖ్యంగా ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన రామసహాయం రఘురాం రెడ్డిని గెలిపించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఏడు నియోజకవర్గాల్లో ఓటు వేసిన ప్రజానీకానికి రుణపడి ఉంటామన్నారు. ఇందుకోసం రాత్రింబవళ్లు నిద్రహారాలు మాని కృషి చేసిన కాంగ్రెస్ సిపిఐ సిపిఎం తెలుగుదేశం నాయకుల అభిమానుల కార్యకర్తల సేవలు మరువలేనివన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు మండుటెండను సైతం లెక్కచేయకుండా పోలింగ్ లో పాల్గొన్నారంటే బీఆర్ఎస్ బీజేపీ పార్టీలపై ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. గెలుపు కళ్లముందే కనబడుతుందని ఉమ్మడి ఖమ్మంజిల్లా చరిత్రలోనే ఎవరూ ఊహించనంత మెజారిటీతో ఆర్ఆర్ఆర్ గెలువబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.

# పడకేసిన పారిశుధ్యం

**- ఏడి చెత్త ఆడనే**
**- దేశ్య తండలో లోపించిన పారిశుద్యం**
**- పట్టించుకోని అధికారులు**
**- పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలని కోరుతున్న ప్రజలు**



**మహబూబాబాద్ /గార్ల /మే 14/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం, చిన్నకిష్టపురం గ్రామపంచాయతీ పరిధిలోని దేశ్య తండ గ్రామంలో లోపించిన పారిశుధ్యం పట్టించుకోని అధికారులు. పారిశుధ్య సమస్యలు మెరుగు పర్చవలసిన అధికారులు ప్రజలను అనారోగ్యల పాలు చేస్తున్నారు. వర్షాకాల సీజన్ ప్రారంభం కాకముందే ఇలా ఉంటే ఇక వర్షాకాలంలో తమ పరిస్థితి ఏమిటని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాలువల్లో పూడిక తీతలు లేకపోవడం తో కంపుకొడుతున్న పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. చెత్త, వ్యర్థ్యాలతో కాలువలు నిండిపోవడమే కాకుండా, రోడ్ల పైన చెత్త, వ్యర్థాలు ఉండటంతో పశువులు, కుక్కలు చిందరవందర చేయడంతో రహదారుల గుండా రాకపోకలు సాగించే స్థానికులు, వాహన చోదకులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానికంగా గ్రామపంచాయతి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోకపోవడం జరుగుతుందని ప్రజలు అంటున్నారు. ఇకనైనా పారిశుధ్యం మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## 30వ పెళ్లిరోజు సందర్భంగా హనుమాన్ స్వాములకు అన్నదానం



**వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/ మే 14 అక్షరం న్యూస్:** మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన పసునూరి పులి వెంకన్న దంపతుల 30వ పెళ్లి రోజు సందర్భంగా గ్రామానికి చెందిన హనుమాన్ మాల ధరించిన స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని (బిక్ష) బుధరావుపేట గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించడం జరిగింది. అనంతరం పులి వెంకన్న మాట్లాడుతూ ఆంజనేయస్వామి, వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని ఆ దేవుడు మనకిచ్చిన సంపదలొ సాటి మనిషికి ఏదో కానుకల రూపంలో అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గ్రామ హనుమాన్ స్వామి మాల ధరించిన సత్యం మహేష్ ప్రశాంత్ వేణుగోపాల్ రాజు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి సోమయ్య దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 14 :** మండలంలోని జాఫర్ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దుల ఎల్లయ్య మంగళవారం మృతి చెందగా ఆయనపార్థివ దేహానికి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కావ టి భాస్కర్ పూలమాలవేసి నివాళులర్పించా రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన బద్దుల ఎల్లయ్య కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఏదునూరి గట్టేశం, సమ్మయ్య, అశోక్, కావటి రవి , కమలాకర్, పెండ్లి రవి, శాఖ శ్రీనివాస్, కుర్రరాజేష్,ఆరూరి గట్టయ్య, శాగ గట్టయ్యతో పాటు గ్రామ అధ్యక్షులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**- బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్**



**కాల్వ శ్రీరాంపూర్ పెద్దపల్లి జిల్లా మే 14 అక్షరం న్యూస్:** మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసిన కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లికి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎలక్షన్లో గత రెండు నెలలుగా సహకరిస్తున్న కార్యకర్తలకు నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేస్తూ బిజెపి పార్టీకి మద్దతు ఇచ్చిన వివిధ సంఘాల వారికి బిజెపిని ఆదరించి ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం కాయం అయిపోయిందని పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గెలుపు మోడీకి మన బహుమానం అని చిలువేరు సంపత్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో తోటశ్రీధర్ పోగుల సముద్రాలశీను పంజలసతీష్ కోసవెంకటేష్ దిలీప్ కృష్ణ ఆకాశ్ నాగరాజు రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు